జిల్లాలో వనమహోత్సవం ద్వారా..

22 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

● జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి

మన తెలంగాణ/సిద్దిపేట : పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 15వేల మొక్కలను నాటడం జరిగిందని జిల్లా కలెక్టర్ కే.హైమావతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు సిద్దిపేట జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి తల్లి పేరు మీద ఒక మొక్కను నాటే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ పర్యవేక్షణలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూపకల్పన చేసి మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్కను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, వివిధ శాఖల ఉద్యోగులు అందరు కలిసి జిల్లా అధికారుల నివాస గృహాల సముదాయం సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలం వరకు ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉద్యోగులు అందరూ ఒక్కో ఉద్యోగి ఒక్కొక్క మొక్క దగ్గరికి వెళ్లి మొక్కను నాటి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలలో షేర్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ,జిల్లా అదనపు కలెక్టర్ సిద్దిపేట ఆక్సిజన్ పార్కులో ఒక్కో ఉద్యోగి ఒక్కో మొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ వారు మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 22 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకొని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా 100% మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా సంతృప్తి చెందేలా వారి తల్లి పేరు మీద ఒక్కొక్క ఉద్యోగి ఒక మొక్కను నాటాలనే ఆలోచన మేరకు జిల్లా అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ మనస్ఫూర్తిగా ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ శాఖ తో సహా 15 వేల మొక్కలను ఒకే రోజు నాటడం జరిగిందని తెలిపారు. తల్లికి ఏమిచ్చినా తల్లి రుణం తీర్చుకోలేమని అందుకే తల్లి పేరు మీద మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను ఆ ఉద్యోగి చూసుకోనున్నారని తెలిపారు. తల్లి తర్వాత భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై భూమాత రుణాన్ని కూడా తీర్చుకునే అవకాశం ఇలా లభిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భూమాతకు సహకరించడంలో చిన్న ప్రయత్నం ఒక్క ఉద్యోగి ఒక్కో మొక్క నాటడం కార్యక్రమని ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. దీన్ని స్ఫూర్తితో ప్రజలందరూ కూడా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాలో 22.827 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా లక్ష్యానికి మించి 23.329 లక్షల మొక్కలు నాటి 103.79 శాతం సాధించి జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

షీ టీమ్ , భరోసా రక్షణ లక్ష్యంగా విధులు నిర్వహించాలి

● గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి పిల్లలకు అవగాహన
● పిల్లల, మహిళల రక్షణకు, భరోసా కల్పించాలి
● పోలీస్ కమిషనర్ అనురాధ

మన తెలంగాణ/సిద్దిపేట టౌన్: షీటీమ్ భరోసా రక్షణ లక్ష్యంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమీషనర్ బి అనురాధ అధికారులకు, సిబ్బందికి సూచించారు. మంగళవారం షీటీమ్, భరోసా సిబ్బందితో మహిళల పిల్లల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యల గురించి భరోసా సెంటర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ షీటీమ్, భరోసా, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. సంబంధిత ఏసీపీలు వారానికి ఒక రోజు షీ టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మానిటర్ చేయాలని సూచించారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. భరోసా సెంటర్ లో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు కేసులలో భరోసా సెంటర్ ద్వారా చేసిన సహాయ సహకారాలు మరియు ఇన్వెస్టిగేషన్ చేసిన కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల్లో భరోసాను కలిగిస్తున్న సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం, లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది తెలిపారు, భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో మరియు అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్ కు సంబంధిత అధికారులు తీసుకొని రాగానే చట్ట ప్రకారం వారికి అందించవలసిన సూచనలు సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఏబి దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది వినోద, సౌమ్య, హరిత, సోని, స్వాతి, నవనీత, సఖి సెంటర్ అడ్మిన్ ప్రతిమ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ రవీందర్‌రెడ్డి ఆకస్మిక బదిలీ

● పోస్టింగ్ ఇవ్వకుండా ఉత్తర్వులు ● రెవెన్యూ వర్గాల్లో సంచలనం

మన తెలంగాణ/సంగారెడ్డి బ్యూరో : సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, ఆకస్మికంగా బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సంగారెడ్డి ఆర్డీఓగా ఆయన వచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిమ్జ్ భూ సేకరణ విభాగానికి జహీరాబాద్‌కు తప్పని సరి పరిస్థితుల్లో బదిలీ అయ్యారు. ఈ బదిలీ జరగక ముందే తిరిగి సంగారెడ్డి పోస్టింగ్‌పై గట్టి హామీ పొందారు. తన పలుకుబడితో తిరిగి 2024 అక్టోబర్ నెలాఖరులో సంగారెడ్డి ఆర్డీఓగా పోస్టింగ్ తెచ్చుకున్నారు. దీని వల్ల అటు అధికార కాంగ్రెస్ నేతలు విస్మయానికి గురి కాగా, విపక్ష పార్టీలు ముక్కున వేలేసుకున్నాయి.రాష్ట్రంలోని ధనిక ప్రాంతాలయిన కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్,పటాన్‌చెరు, అమీన్‌పూర్, బీరంగూడ, కిష్టారెడ్డి పేట, కంది, సంగారెడ్డి ప్రాంతాలు సంగారెడ్డి ఆర్డీఓ పరిధిలో ఉన్నాయి. ఈ పోస్టు కోసం అనేక మంది పైరవీ చేస్తుంటారు. కానీ, వారికి దక్కకుండా తిరిగి రవీందర్‌రెడ్డికే కొత్త పాలకులు పోస్టింగ్ ఇచ్చారు. ఈ 11 నెలల కాలంలో రవీందర్‌రెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. కానీ, అధికార పార్టీ అండ ఉండడంతో కొనసాగారు. కానీ, ఇంతలోనే ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండా హైదరాబాద్‌లోని రెవిన్యూ కార్యాలయానికి ఆయన్ని బదిలీ చేశారు. దీంతో ఈ బదిలీ ఇటు రెవిన్యూ ఉద్యోగుల్లో, అటు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఇటీవల జరిగిన కొన్ని రెవిన్యూ ఫైళ్ల విషయంలో జరిగిన అవతవకల కారణంగానే రవీందర్‌రెడ్డిపై వేటు పడిందని అంటున్నారు. ఒక బిఆర్‌ఎస్ నేతకు అనుకూలంగా వ్యవహరించడం, మరో భూమి విషయంలో నిబంధనలను తుంగలో తొక్కడం, లాంటి ఆరోపణలు ఉన్నాయని అంటున్నారు. మొత్తమ్మీద అటు బిఆర్‌ఎస్, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాల్లో ఒకే చోట పోస్టింగ్ దక్కించుకున్న రవీందర్‌రెడ్డికి బదిలీ కాక తప్పలేదు. ఆయన స్థానంలో ఎవరికీ పోస్టింగ్ ఇవ్వలేదు. దీంతో ఆంధోల్ జోగిపేట ఆర్‌డిఓగా ఉన్న పాండు ఇన్‌చార్జి ఆర్డీఓగా వ్యవహరిస్తారు. మధ్యాహ్నం ఆయన ఛార్జి తీసుకున్నారు. అయితే ఈ పోస్టుపై రాష్ట్రంలోని అనేక మంది ఆర్డీఓ క్యాడర్ అధికారుల కళ్లు ఉన్నాయి. దీంతో వారిలో కొందరు పైరవీలు ప్రారంభించారు. ఎవరికి దక్కుతుందో చూడాలి!

మంత్రి రాజనర్సింహ హాస్టల్ పరిశీలన



మన తెలంగాణ/ సంగారెడ్డి : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మునిపల్లి మండలం లింగంపల్లి లోని గురుకుల పాఠశాలలో ప్రమాదవశాత్తు హాస్టల్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడిన ఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. జరిగిన ఘటన పై అధికారులతో మంత్రి చర్చించారు. హాస్టల్ లోని మిగిలిన భవనాల స్టాండరడ్స్ ను పరిశీలించి ఉపయోగానికి పనికిరాని వాటిని బ్లాక్ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా R & B శాఖ అధికారులను ఆదేశించారు . హాస్టల్ గోడ కూలి స్వల్పం గా గాయపడిన ముగ్గురు (3) విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని హాస్టల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని రైతుల నిరసన



మన తెలంగాణ/కొండాపూర్: రీజనల్ రింగ్ అలైన్‌మెంట్‌ను తక్షణమే రద్దు చేయాలని శివన్నగూడెం రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం కొండాపూర్ మండల పరిధిలోని శివన్నగూడెంలో గంగారం, శివన్న గూడెం, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలంలోని దేవరంపల్లి భూ నిర్వాసితులు ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌అలైన్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. ట్రిపుల్‌ఆర్‌అలైన్‌మెంట్‌తో తమ పంట పొలాలు నాశనమవుతున్నాయన్నారు. రీజినల్ రింగ్ రోడ్ కోసం భూము లిచ్చేది లేదన్నారు. ఎవరి కోసం పాత అలైన్‌మెంట్‌ను మార్చారని ప్రశ్నించారు. తక్కువ ధరకు తమ భూములను లాక్కోవడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అంజయ్యగౌడ్, రాజు,సత్యనారాయణ, అంజయ్య, ముకుంద్‌రెడ్డి, బుచ్చిరెడ్డిలున్నారు.

గ్రూప్స్ పరీక్షలపై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

● గ్రూప్స్ పరీక్షలను పూర్తిగా రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి
● బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మేరుగు మహేష్

మన తెలంగాణ/సిద్దిపేట అర్బన్: గ్రూప్స్ పరీక్షలపై హై కోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేరుగు మహేష్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరిలు కలిసి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మన నీళ్లు మన నిధులు మన ఉద్యోగలను కొల్లకొడితే సహించలేక ఉద్యమ నేత కెసిఆర్ సారథ్యంలో ఉద్యమం చేసి ఆ కాంగ్రెస్ ని మేడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సాధించుకొని అనంతరం కాళేశ్వరం నిర్మాణం ద్వారా నీళ్లు సాధించి. ప్రత్యేక పరిశ్రమల ప్రోత్సాహం వనరులు అభివృద్ధి ద్వారా ఆర్థిక సుస్థిరత సాధించుకొని ఉద్యోగాల కల్పన వైపు అడుగులేస్తున్న తరుణంలో అశోక్ నగర్ కి రాహుల్ గాంధీ నుండి రేవంత్ రెడ్డి వరకు వచ్చి అసత్య ప్రచారాలు అబద్ధాలతో నిరుద్యోగుల్లో నాటి కెసిఆర్ ప్రభుత్వం పై విషం చిమ్మి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మళ్ళీ మన నీళ్లను ఆంధ్రకి మన నిధులని ఢిల్లీకి మన ఉద్యోగాలను అవినీతి పరులకి అప్పనంగా ఇవ్వడం వల్ల కోర్టులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంనికి చెంప చెల్లు మనిపిస్తున్నాయని బావోద్వేగంగా వివరించారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను తదుపరి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయాని. ఆ పరీక్ష ఫలితాలని రద్దు చేస్తూ స్వయంగా హై కోర్ట్ తీర్పు ఇవ్వడం ప్రభుత్వ అసమర్థత మరియు నిరుద్యోగులు పరీక్షలు వద్దు అన్న ఆదర బాదరగా నిర్వహించడం అవినీతి కాంక్షకు నిదర్శనం అని తేటతెల్లం అయ్యిందని పేర్కొన్నారు వెంటనే మొత్తం పరీక్షలని రద్దు చేసి నూతనంగా మళ్ళీ నిర్వహించాలని పత్రిక ముఖంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు రాగరం రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మైలారం వంశీ,యువజన నాయకులు గాదగోని సాయి చరణ్ గౌడ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,చిలపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
సాహెబ్‌నగర్ బ్రాంచ్: ఇం.నెం.5-4-35/1/52/ఎస్‌బర్ ప్లాట్ నెం. 52, కమల నగర్, హెచ్‌పి పెట్రోల్ పంప్, వనస్థలిపురం, హైదరాబాద్-500070. ఇ-మెయిల్: vjsahe@bankofbaroda.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడుతూ అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ బ్యాంక్ ఆఫ్ బరోడా, వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది: 10.06.2025లో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీత శ్రీ భోగారం రమేష్ & సహ దరఖాస్తుదారు శ్రీమతి కొలిపాక ఉదయ శ్రీ నోటీసులో తెలిపిన మొత్తం తేది. 10.06.2025 నాటికి రూ.80,73,726.52 (రూపాయలు ఎనభై లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై ఆరు మరియు పైసలు యాభై రెండు మాత్రమే) మరియు చెల్లింపు తేదీ వరకు దానిపై ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీ + ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు సదరు నోటీసు స్వీకరణ తేదీనుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని తేది: 04, సెప్టెంబర్, 2025న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారులు, తనఖాదారులు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే బ్యాంక్ ఆఫ్ బరోడా, వారికి చెందవలసిన రుణ బకాయి మొత్తం రూ.80,73,726.52 (రూపాయలు ఎనభై లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై ఆరు మరియు పైసలు యాభై రెండు మాత్రమే) మరియు చెల్లింపు తేదీ వరకు దానిపై ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీ + ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను వినియోగించుకొనగలరని రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.
స్థిరాస్తి వివరణ
ఎస్ఆర్ఓ, నారపల్లి వద్ద డాక్యుమెంట్ నెం.10485/2024 తేది.08.11.2024 ద్వారా సేల్ డీడ్ కల్పించబడినది. ఈ సేల్ డీడ్‌కు అనుబంధంగా ప్లాన్‌లో ఎర్రరంగులో చూపినట్లుగా వివరించిన విధంగా మరియు తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం మరియు గ్రామం పర్వతాపూర్ సర్వే నెం.103/బి లో 302.5 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్తి తనఖా. సరిహద్దులు: ఉత్తరం: ఇల్లు, దక్షిణం: ఎస్‌టిఓ, కు కేటాయించబడినది, తూర్పు: 60' రోడ్డు, పడమర: 20' రోడ్డు.
తేది: 04.09.2025, ప్రదేశం : సాహెబ్ నగర్ సం/- చీఫ్ మేనేజర్/ అధీకృత అధికారి, BOB

ఫారం G
కోబో బయోటెక్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
కార్యాలయం: కార్పొరేట్ ఆఫీస్ ముంబయి వద్ద మరియు హైదరాబాద్ వద్ద భూమి భాగంతో సోలాపూర్ వద్ద ఫ్యాక్టరీతో ఫార్మా యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రేడియంట్స్ (ఎపిఐ) యొక్క కస్టమర్ - సింథటిక్ మ్యానుఫ్యాక్చరర్ (ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ), రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

	సంబంధిత వివరములు	
1.	కార్పొరేట్ డెటార్ యొక్క PAN / CIN / LLP No. లతో పాటు పేరు	కోబో బయోటెక్ లిమిటెడ్ CIN: L24110TG1993PLC016112
2.	రిజిస్టర్డ్ కార్యాలయ చిరునామా	ప్లాట్ నెం. 121ఎ/1, వెస్టర్న్ హిల్స్, అడ్డగుట్ట సొసైటీ, జెఎన్‌టియు ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500072
3.	వెబ్‌సైట్ యొక్క URL	www.kobobiotech.com
4.	ప్రధానమైన ఫిక్స్‌డ్ ఆస్తులను ఏర్పాటుచేసిన ప్రదేశం వివరములు	- ఐ2, ఎంఐడిసి మెయిన్ రోడ్, చించోలికటి, మహారాష్ట్ర, ఇండియా వద్ద గల సోలాపూర్‌లో ఫ్యాక్టరీ స్థలం వద్ద ఉన్న ప్రధాన ఫిక్స్‌డ్ ఆస్తులు. - సంగారెడ్డి, శంకర్‌పల్లి - మెయిన్‌పేట్ రోడ్, తెలంగాణ, 502291 వద్ద హైదరాబాద్‌లో ఫ్యాక్టరీ స్థలం వద్ద భూమి.
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల యొక్క స్థాపిత సామర్థ్యం	గత నివేదిక ఆధారంగా స్థాపించిన సామర్థ్యం 2300 టిపిఏ
6.	గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రధాన ఉత్పత్తులు/ సేవల అమ్మకపు విలువ మరియు పరిమాణం	2022-23 ఆర్థిక సంవత్సరం కోసం ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికల ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సేవల పరిమాణం మరియు విలువ - లేదు.
7.	ఉద్యోగులు/పనివారల సంఖ్య	ప్రస్తుతం పనివారు లేరు. క్లెయిమ్ షీట్ ప్రకారం పనివారు మరియు ఉద్యోగుల జాబితా కాలానుగుణంగా అప్‌డేట్ చేయబడింది మరియు ఐబిబిఐ వెబ్‌సైట్‌పై అప్‌లోడ్ చేయబడింది.
8.	గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్థిక స్టేట్‌మెంట్లు (షెడ్యూల్స్‌తో) తదుపరి ఉన్నట్లు ప్రక్రియ కోసం సంబంధిత తేదీలు, రుణదాతల జాబితాలు, చివరిగా లభించే వాటితో తదుపరి వివరాలు లభ్యమగుట :	డాక్యుమెంట్లను ప్రాసెస్ వద్ద ఇ-మెయిల్ పంపడం ద్వారా పొందవచ్చును. ఇ-మెయిల్ ఐడి : cirp.kobobiotech@gmail.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2)(హెచ్) క్రింద తీర్మాన దరఖాస్తుదారుల కొరకు అర్హత లభ్యత	ప్రాసెస్ వద్ద ఇ-మెయిల్ పంపడం ద్వారా పొందవచ్చును. ఇ-మెయిల్ ఐడి : cirp.kobobiotech@gmail.com
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణ కొరకు ఆఖరు తేది	25-09-2025
11.	దిఖాస్తుదారుల తీర్మాన దరఖాస్తుదారుల మందస్తు జాబితా జారీ చేసిన తేది	05-10-2025
12.	మందస్తు జాబితాలో ఏదైనా అభ్యంతరములను దాఖలు చేయుటకు ఆఖరు తేది	10-10-2025
13.	దిఖాస్తుదారుల తీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	20-10-2025
14.	దిఖాస్తుదారుల తీర్మాన దరఖాస్తుదారులకు తీర్మాన ప్రణాళిక కోసం అభ్యర్థన మరియు ఇవాల్యుయేషన్ మ్యాట్రిక్స్, ఇన్ఫర్మేషన్ మెమోరాండం జారీ తేది	25-10-2025
15.	తీర్మాన ప్రణాళికల దాఖలు కొరకు ఆఖరు తేది	24-11-2025
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇ-మెయిల్ ఐడి	cirp.kobobiotech@gmail.com
17.	MSMEగా కార్పొరేట్ డెటార్ రిజిస్ట్రేషన్ స్టేటస్ వివరణ	NA.

1) స్వీకరించిన EOIలు అన్ని RP చేత అలాగే COC చేత సమీక్షించబడతాయి మరియు ఆ తర్వాత ప్రాసెస్‌కు సంబంధించిన తదుపరి సమాచారం / డాక్యుమెంట్లను షార్ట్ లిస్ట్ చేసిన పార్టీలకు అందించబడతాయి.
ఏ సమయంలోనైనా ఇఓఐ నిమిత్తం ప్రమాణాలను మార్చుటకు RP / COC వారు విచక్షణ కలిగి ఉన్నారు.
2) ఇందుకు సంబంధించి ఏ బాధ్యత లేకుండా ఏ కారణాలు తెలుపకుండా ప్రాసెస్ / దరఖాస్తు / సమయాలను రద్దు చేయుటకు లేదా మార్పు చేయుటకు RP / COC వారు హక్కు కలిగి ఉన్నారు.
3) తదుపరి వివరాలు ఆసక్తి వ్యక్తీకరణ (EOI) సవివరమైన ఆహ్వానంలో పేర్కొనబడినవి, వాటిని అనుబంధ డిస్‌క్లెయిమర్స్ మరియు EOIలో అర్హతలతో చదువుకోగలరు.
సం/- సమృత ఏ రాంచేరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
కోబో బయోటెక్ లిమిటెడ్ తరపున
Reg. No.: IBBI/IPA-001/IP-P01585/2019-2020/12495 (AFA Valid upto 31.12.25)
తేది : 10.09.2025 సమాచిత చిరునామా : 215, లక్ష్మీ ప్లాజా, లక్ష్మీ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
ప్రదేశం : ముంబాయి న్యూ లింక్ రోడ్, అంధేరి వెస్ట్, ముంబాయి, మహారాష్ట్ర 400053

RES RENEWABLE ENERGY SYSTEMS LIMITED
రిజిస్టర్డ్ ఆఫీస్ : డి-13, ఫేజ్-v, ఐడిఎ, జీడిమెట్ల, హైదరాబాద్-500 055.
CIN U40106TG1985PLC005358
ఫోన్ నెం.040-23097279 ఫ్యాక్స్ నెం.040-23097279
వెబ్‌సైట్: resindia.co.in ఇమెయిల్: resph5@hotmail.com

40వ వార్షిక సాధారణ సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచారం మరియు బుక్ క్లోజర్ నోటీసు

Renewable Energy Systems Limited సభ్యుల 40వ వార్షిక సాధారణ సమావేశం సెప్టెంబర్ 30, 2025 మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) / ఇతర ఆడియో-విజువల్ సాధనాలు (OAVM) ద్వారా కంపెనీల చట్టం, 2013 ("చట్టం") యొక్క వర్తించే నిబంధనలు మరియు మే 5, 2020 నాటి జనరల్ సర్క్యులర్ సంఖ్య 20/2020తో చదవబడిన దాని కింద తయారు చేయబడిన నియమాలు మరియు ఈ విషయంలో జారీ చేయబడిన తదుపరి తాజాగా 09/2024 తేదీ. 19 సెప్టెంబర్, 2024 (సమిష్టిగా MCA సర్క్యులర్లు అని పిలుస్తారు) సర్క్యులర్‌లకు అనుగుణంగా జరుగుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
పైన పేర్కొన్న సర్క్యులర్లకు అనుగుణంగా, AGM నోటీసు మరియు వార్షిక నివేదిక 2024-25 సెప్టెంబర్ 6, 2025 శనివారం ఎలక్ట్రానిక్ విధానం ద్వారా కంపెనీ రిజిస్ట్రార్ మరియు బదిలీ ఏజెంట్ వద్ద ఇ-మెయిల్ చిరునామా నమోదు చేసుకున్న సభ్యులకు పంపబడ్డాయి. నోటీసు మరియు వార్షిక నివేదిక 2024-25 కంపెనీ వెబ్‌సైట్ resindia.co.in మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ వెబ్‌సైట్ https://www.evotingindia.com/ లో కూడా అందుబాటులో ఉన్నాయని సభ్యులు గమనించవచ్చు. కంపెనీ 2023-24 వార్షిక నివేదిక యొక్క భౌతిక కాపీని ప్రత్యేకంగా అభ్యర్థించే సభ్యులకు guruvulu@yahoo.co.in కు ఇమెయిల్ పంపడం ద్వారా పంపాలి.
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 మరియు దాని కింద రూపొందించిన నిబంధనల ప్రకారం, కంపెనీ సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు మంగళవారం, 24 సెప్టెంబర్, 2025 నుండి మంగళవారం, 30 సెప్టెంబర్, 2025 వరకు మూసివేయబడతాయి.
రిమోట్ ఓటింగ్ కోసం సూచనలు చట్టంలోని సెక్షన్ 108 ప్రకారం, సంబంధిత నియమాలతో చదువబడు విధంగా, కంపెనీ తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందిస్తోంది, తద్వారా వారు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ అందించిన సౌకర్యం ద్వారా ఎలక్ట్రానిక్‌గా ఓటు వేయవచ్చు. అదనంగా, AGM సమయంలో ఓటు వేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. VC/OAVM ద్వారా AGMలో హాజరైన సభ్యులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా తీర్మానాలపై ఓటు వేయని సభ్యులు మరియు అలా చేయకుండా నిషేధించబడని సభ్యులు, AGM సమయంలో ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేయడానికి అర్హులు. AGM సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు VC/OAVM ద్వారా AGM కి హాజరు కావడానికి వివరణాత్మక సూచనలు AGM నోటీసులో అందించబడ్డాయి.
సభ్యులందరికీ తదుపరి దిగువ విధంగా తెలియజేయడమైనది:
ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి 2025 సెప్టెంబర్ 27వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటలకు (IST) ప్రారంభమై 2025 సెప్టెంబర్ 29వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటలకు (IST) ముగుస్తుంది. ఆ తర్వాత ఓటింగ్ కోసం CDSL ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. ఇప్పటికే ఓటు వేయబడిన ఏ తీర్మానంపైనా సభ్యులు మళ్ళీ ఓటు వేయడానికి అనుమతించబడరు.
బి) AGM కి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు AGM లో పాల్గొనవచ్చు కానీ మళ్ళీ ఓటు వేయడానికి అర్హులు కారు.
సి) కటాఫ్ తేదీ నాటికి, అంటే మంగళవారం, సెప్టెంబర్ 23, 2025 నాటికి భౌతికంగా లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగి ఉన్న సభ్యులు AGM కి ముందు లేదా AGM వద్ద ఇ-ఓటింగ్ ద్వారా ఎలక్ట్రానిక్‌గా తమ ఓట్లను వేయవచ్చు. సభ్యుల ఓటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి, అంటే మంగళవారం, 2025 సెప్టెంబర్ 23 నాటికి కంపెనీ చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారి వాటాకు అనులోమానుపాతంలో ఉంటాయి.
డి) AGM నోటీసు పంపిన తర్వాత కంపెనీలో సభ్యుడైన ఏ వ్యక్తి అయినా, మంగళవారం, 2025 సెప్టెంబర్ 23 నాటికి (కటాఫ్ తేదీ) వాటాలను కలిగి ఉంటే, ఫోలియో నంబర్/DP ID మరియు క్లయింట్ ID నంబర్‌ను పేర్కొనడం ద్వారా support@purvashare.com వద్ద RTA కి ఇ-మెయిల్ పంపడం ద్వారా లాగిన్ ID మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు. అయితే, మీరు ఇప్పటికే ఇ-ఓటింగ్ కోసం CDSL లో నమోదు చేసుకున్నట్లయితే, మీరు మీ ఓటు వేయడానికి మీ ప్రస్తుత యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు. మీరు మీ పాస్‌వర్డ్‌ను మరచిపోయినట్లయితే, www.evotingindia.com లో అందుబాటులో ఉన్న ఫర్గెట్ "యూజర్ వివరాలు/పాస్‌వర్డ్" ఎంపికను ఉపయోగించి మీరు మీ పాస్‌వర్డ్‌ను రీసెట్ చేయవచ్చు.
ఇ) కటాఫ్ తేదీ నాటికి, అంటే మంగళవారం, సెప్టెంబర్ 23, 2025 నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన వ్యక్తులు మాత్రమే AGM కి ముందు లేదా AGM సమయంలో ఇ-ఓటింగ్‌కు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని పొందేందుకు అర్హులు.
ఎఫ్) ఇంకా తమ ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకోని సభ్యులు, వాటాలు భౌతిక రూపంలో తమ వద్ద ఉంటే కంపెనీ/RTA లో దానిని నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు. కంపెనీ/RTA లో తమ ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకోని సభ్యులు, EGM నోటీసును స్వీకరించడానికి కంపెనీ RTA మెస్సర్స్ పూర్వా షేర్‌రిజిస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్, ముంబైలో తమ ఇ-మెయిల్ చిరునామా మరియు మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవచ్చు.
జి) అప్పటి నుండి కంపెనీ తన వాటాలను సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (CDSL)తో డీమెటీరియలైజేషన్ రూపంలోకి చేర్చుకోవడానికి అనుమతి పొందింది మరియు అప్పటి నుండి కంపెనీకి ISIN INE0OZA01018 కేటాయించబడింది. అన్ని వాటాదారులు ఏదైనా డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో డీ-మ్యాట్ ఖాతాను తెరవాలని మరియు తగిన విధానాన్ని అనుసరించి భౌతిక రూపంలోని షేర్ల డీమెటీరియలైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది. వాటాదారులు, డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో డీ-మ్యాట్ ఖాతాను తెరిచిన తర్వాత, డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు భౌతిక వాటా సర్టిఫికేట్/సర్టిఫికేట్లను సమర్పించాలని కోరడమైనది, వారు కంపెనీ షేర్ రిజిస్ట్రార్ - మెస్సర్స్ పూర్వా షేర్ రిజిస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నం.9, శివ శక్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్, జె.ఆర్.బోరిచా మార్గ్, లోయర్ పరేల్, ముంబై 400 001 నుండి నిర్ధారణ తీసుకుంటారు మరియు షేర్ రిజిస్ట్రార్ నుండి నిర్ధారణ పొందిన తర్వాత, షేర్లను డీ-మ్యాట్ చేయాలి మరియు వాటాదారులు తెరిచిన డీ-మ్యాట్ ఖాతాలోని సంబంధిత షేర్ల సంఖ్యను క్రెడిట్ చేయాలి.
ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదైనా విచారణలు లేదా సమస్యలు ఉంటే, మీరు www.evotingindia.com లో అందుబాటులో ఉన్న తరచుగా అడిగే ప్రశ్నలు ("తరచుగా అడిగే ప్రశ్నలు") మరియు ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను హెల్ప్ సెక్షన్ కింద చూడవచ్చు లేదా టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. 1800 22 55 33 కు ఇమెయిల్ పంపండి లేదా CDSL సీనియర్ మేనేజర్ శ్రీ రాకేష్ దల్వికి helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ పంపండి, టెలిఫోన్ (+9122) 23058542/43 కు పంపండి.
Renewable Energy Systems Limited కోసం
ప్రదేశం : హైదరాబాద్. ఊపన్ రావు తరపున
తేదీ : 8 సెప్టెంబర్, 2025 డైరెక్టర్

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC
గాజులరామారం సర్కిల్-26
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
NIT No.14/DB/EE/GJRM/Circle-26/KPZ/GHMC/2025-26, తేది : 08.09.2025
పని పేరు : సిసి రోడ్డు వేయుట. అంచనా మొత్తం (రూ.లక్షల్లో): రూ.140.50 లక్షలు. ప్రారంభ తేది & సమయం : 10.09.2025న మ.03.00 గం.లు, బిడ్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం : 19.09.2025న మ.03.30 గం.లకు. ఇఇ పేరు & చిరునామా : కార్యనిర్వాహక ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, జిహెచ్ఎంసి. 9849906776. తదుపరి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, గాజులరామారం సర్కిల్, GHMC
DPR RO No.7805-PP/CL/Advt/1/2025-26, తేది : 09.09.2025

పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం, హైదరాబాద్ పడమటి సర్కిల్, తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు & మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ
జిల్లా ఆసుపత్రి ఆవరణ, కింగ్ కోఠి, హైదరాబాద్- 500001.
స్వల్పకాలిక టెండరు ప్రకటన
నెం. 9/SE/TGMSIDC/West Cir-Hyd/2025-26/115 తేది : 09.09.2025
దిగువ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. 1) నిజామాబాద్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తలుపులు, కిటికీలకు మరమ్మత్తులు. 2) నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ముందరి ఎలివేషన్‌కు మరమ్మత్తులు. 3) నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డిహెచ్‌యుబి మరమ్మత్తుల కొరకు అదనపు హాల్ నిర్మాణము మరియు విఐపి/పిబి ర్యాంప్‌లో నవీకరణ. 4) నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద పల్లియేటివ్ కేర్ సెంటర్‌లో అదనపు పనుల మరమ్మత్తులు మరియు నవీకరణ. 5) మద్నూరు గ్రామం & మండలం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర ఆవరణలో గేటుతో పాటు ప్రహరీగోడ నిర్మాణం. ఇతర వివరములకు వెబ్‌సైట్ : www.tender.telangana.gov.inలో చూడవచ్చును.
DIPR RO No.7782-PP/CL/Advt/1/2025-26, Dt: 09.09.2025 సం/- పర్యవేక్షక ఇంజనీర్, TGMSIDC, Hyd.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ TATA
రిజిస్టర్డ్ ఆఫీస్: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013. CIN No. U67190MH2008PLC187552, సంప్రదించు నెం:(022) 61827414,(022) 61827375.
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి రూల్ 8(1) ప్రకారం)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి సదరు రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని భౌతికస్వాధీనం చేసుకోవడమైనదని ప్రత్యేకించి రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి డిమాండ్ నోటీస్ తేదీ నుండి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ మరియు అపరాధ వడ్డీ, ఛార్జీలు, వ్యయములు మొదలగు వాటి క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

రుణ ఖాతా నెం.	ఆబ్లిగర్ (లు) /చట్టబద్ధ వారసుడు (లు) /చట్టబద్ధ ప్రతినిధి(లు) పేరు	డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్వాధీనతా తేది
TCHHL085000 0100179838 & TCHIN085000 0100180326	శ్రీమతి గోనెల రజిత (సహ-దరఖాస్తుదారు మరియు లేట్ గోనెల బాలరాజు చట్టబద్ధ వారసురాలు)	తేది: 20.09.2024 నాటికి మొత్తం రూ. 13,11,319/- (రూపాయలు పదమూడు లక్షల పదకొండు వేల మూడు వందల పంతొమ్మిది మాత్రమే)	4 సెప్టెంబర్, 2025

సెక్యూర్డ్ ఆస్తులు/ స్థిరాస్తుల వివరణ: రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1546/2022 ప్రకారం, శ్రీ గోనెల బాలరాజు పేరున ఉండి సంగారెడ్డి వద్ద మెదక్ రిజిస్ట్రేషన్ జిల్లా, సిద్దిపేట రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మం, పైలారం జిపి, అల్లీపూర్ రెవెన్యూ గ్రామం పరిధిలోని 655 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగివుండి 227.00 చ.గ.లు లేదా 189.79 చ.మీ.ల విస్తీర్ణం గల మొత్తం భూమి ఖాళీ స్థలంతో జిపి హౌస్ నెం. 1-19/5 కలిగిన ఆర్‌సిసి భవనం యావత్తు మరియు సరిహద్దులు దిగువ విధంగా ఉన్నవి: సరిహద్దులు: తూర్పు: 15'-0" వెడల్పు రోడ్డు, పడమర: ఏనుగుల రామ్ ఇల్లు, ఉత్తరం: 12'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: 15'-0" వెడల్పు రోడ్డు.
ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి
తేది: 10.09.2025 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O.A. No. 226 of 2025
Between:
Axis Bank Limited ....Applicant
And
OM SRI SHYAM MEDICALS AND OTHERS ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
2. Mrs. Babita Goel W/o. Shyam Sunder Goel, D.No. 3-4-133/1, Flat No. 103, Royal Manor Apartments, Doctor Bhoomana Lane, Near Shalini Hospital, Himayatnagar, Kachiguda Station, Hyderabad-500027.... ....Defendants
Please take the summons in the above **O.A.No.226 of 2025** filed by the Applicant for Recovery of money of **Rs. 20,34,505.94/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"MANA TELANGANA"**, Daily Newspaper Hyderabad District Edition newspaper and posted the matter to.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **18-11-2025 at 10.30 a.m** at **Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this **Day 02nd of September, 2025.**
(By order of the Court) Sd/- Signature of the Officer
Authorised to issue summons

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ Can Fin Homes Ltd
ఇం.నెం. 3-4-174/6, నాగిరెడ్డి కాంప్లెక్స్, మొదటి అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పైన, పిల్లర్ నెం. 142, అత్తాపూర్, రాజేంద్రనగర్, హైదరాబాద్-500048. ఫోన్ నెం.లు 040-49882212/ మొబైల్ నెం. 9731451292. CIN: L85110KA367LC008699, ఇ-మెయిల్: rajendranagar@canfinhomes.com
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద
వీరికి: 1. శ్రీ గుడిదేవుని అశోక్ కుమార్ తండ్రి గుడిదేవుని వెంకటస్వామి (రుణగ్రహీత), 2. శ్రీమతి గుడిదేవుని అరుణ భర్త వెంకటస్వామి (సహ-రుణగ్రహీత), చిరునామా: నివాస ఇం.నం. 2-26/4/బి/ఒ1బి, ఫ్లాట్ నెం.1 యొక్క తూర్పు భాగం, తూర్పు భాగం, సర్వే నెం. 354/ఎ & 357లో, 89.46 చ.మీ.లకు సమానమైన 107 చ.గ.ల విస్తీర్ణం మరియు 1147.2 చ.అ.లు (అనగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 573 చ.అ.లు అడుగులు మరియు మొదటి అంతస్తులో 573 చ.అ.లు) నిర్మాణ ప్రాంతంతో ఆర్‌సిసి రూఫింగ్‌తో, రాగన్నగూడ, తుర్కయాంజల్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్ మునిసిపాలిటీ క్రింద, తెలంగాణ-501510.
దిగువ తెలిపిన, నం.1 నకు చెందిన ఆస్తిలు తనఖా ఉంచి, నం.1 & 2లు అయిన మీరు మా శాఖ నుండి గృహ ఋణంను పొందినారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి మీరు తేది: 02-09-2025 నాటికి రూ.32,48,545/- (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల నలభై ఐదు మాత్రమే)లు బకాయి అయినారు మరియు తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.
తనఖా పెట్టిన ఆస్తి పేర్కొను: తెలంగాణ, తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తుర్కయాంజల్ గ్రామం, రాగన్నగూడ, ఆర్‌సిసి రూఫింగ్‌తో 1147.2 చ.అ.లు(అనగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 573 చ.అ.లు అడుగులు మరియు మొదటి అంతస్తులో 573 చ.అ.లు) కట్టబడిన ప్రదేశముతో 89.46 చ.మీ.లకు సమానమైన 107 చ.గ.ల విస్తీర్ణం గల సర్వే నెం. 354/ఎ & 357 లలోని ఫ్లాట్ నెం.1 యొక్క యొక్క తూర్పు భాగం, తూర్పు భాగం యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.2, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నెం.1 యొక్క పశ్చిమ భాగం తూర్పు భాగం.
SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద మీకు రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపబడినది. కానీ అది అందజేయబడకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు సదరు చట్టం ప్రకారం సదరు రుణగ్రహీత/ల యొక్క తెలిపిన ఆఖరి చిరునామా ఆవరణములలో ఈ నోటీసులు అతికించడమైనది. కావున ఈ పత్రికా ప్రచురణ చేయడమైనది. మంజూరు నిబంధనలను పాటించుటలో మీరు విఫలమైనందున, ఖాతా ఎన్‌హెచ్‌బి మార్గదర్శకాల ప్రకారం 29-08-2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై 02-09-2025 నుండి అంగీకరించిన రేటు వంతున వడ్డీతో తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది, విఫలమైనచో దిగువసంతకందారు పైన తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుటకు SARFAESI చట్టము క్రింద తగిన చర్యలు తీసుకొనుటకు ముందుకుసాగెదరు. తదుపరిగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.
తేది: 09-09-2025, ప్రదేశం: హైదరాబాద్ (రాజేంద్రనగర్) సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

SOUTH INDIAN Bank
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్, నెం.157/6, మొదటి అంతస్తు, డాయ్ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిటీ లైట్ డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009.
RO-HYD/598/SH/RGN/188/2025-26 తేది : 01.09.2025
రుణగ్రహీతలు : 1) శ్రీ బొద్దు రాజా కిషోర్, ఫ్లాట్ నెం.301, డోర్ నెం.7-6-50, పృథ్వీ రెసిడెన్సీ, మా విల్లాస్ రోడ్, వోల్వో సర్వీసెస్ సెంటర్ దగ్గర, కేసరి కౌసల్య కాలనీ, బాచుపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ- 500090. 2) శ్రీమతి నీలిమ దీప్తి కొవర్ల అలియాస్ బొద్దు నీలిమ దీప్తి భర్త శ్రీ బొద్దు రాజా కిషోర్, ఫ్లాట్ నెం.301, డోర్ నెం.7-6-50, పృథ్వీ రెసిడెన్సీ, మా విల్లాస్ రోడ్, వోల్వో సర్వీసెస్ సెంటర్ దగ్గర, కేసరి కౌసల్య కాలనీ, బాచుపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ- 500090.
సర్/మేడం
విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడుతూ సెక్షన్ 13(8) క్రింద ఈ నోటీసు జారీ చేయడమైనది.
ఖాతా: శ్రీ బొద్దు రాజా కిషోర్ & శ్రీమతి నీలిమ దీప్తి కొవర్ల అలియాస్ బొద్దు నీలిమ దీప్తి, బ్రాంచ్ - గండి మైసమ్మ
సదరు చట్టములోని సెక్షన్ 13(4)లోని నదుపాయముల క్రింద షెడ్యూల్‌లో తెలిపినట్లుగా మీ స్థిరాస్తులను బ్యాంకు యొక్క అధీకృత అధికారి 06.08.2025న లాంఛనముగా స్వాధీనము చేసుకున్న విషయము మీకు విదితమే. ఇందుకు సంబంధించి మీ నుండి బ్యాంకుకు రావలసిన బకాయి మొత్తం తేది 31.08.2025 నాటికి రూ. 31,01,860.24 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ఒక వేయి ఎనిమిది వందల అరవై మరియు పైసలు ఇరవై నాలుగు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు చార్జీలతో సహా బ్యాంక్ హైదరాబాద్ బ్రాంచ్‌కు మీరు చెల్లించవలసియున్నది.
కాని సదరు రుణగ్రహీతలు షెడ్యూల్ ఆస్తిని స్వాధీనము చేసుకున్న తరువాత కూడా బ్యాంకుకు చెందిన బకాయి మొత్తములు చెల్లించుటలో విఫలమైనారు. కావున ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తరువాత SARFAESI యాక్ట్ మరియు రూల్స్ లోని నిబంధనల క్రింద స్థిరాస్తులను టెండర్లు కోరుట ద్వారా/బహిరంగ వేలము ద్వారా/ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మబడునని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
వేలము తేది మరియు సమయం SARFAESI యాక్ట్ ప్రకారం విడిగా జారీ చేయు అమ్మకపు నోటీసు ద్వారా తెలియజేయబడును మరియు సంబంధిత ఆస్తులకు సంబంధించి అత్యధిక బిడ్డు ఆఫరు చేసిన వ్యక్తికి సదరు ఆస్తిని అమ్మబడును. SARFAESI యాక్ట్ మరియు రూల్స్‌లోని నిదుపాయముల ప్రకారం అమ్మకపు నోటీసు ప్రచురణ తేది కంటే ముందుగా మరియు ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజులలోగా బ్యాంక్ బకాయిలను పూర్తి చెల్లించి మరియు సెక్యూర్డ్ వస్తులను విడిపించుకోవలసిందిగా కోరుతూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
ఆస్తి వివరణ
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కుత్బుల్లాపూర్ వద్ద సేల్ డీడ్ నెం.13330/2019, తేది: 01.06.2019లో మరింత వివరముగా తెలిపినట్లు శ్రీ బొద్దు రాజా కిషోర్ మరియు శ్రీమతి బొద్దు నీలిమ దీప్తి పేరున కలిగియుండి అన్ని అనుబంధ హక్కులు మరియు అధిక్యతలతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం (గతంలో కుత్బుల్లాపూర్ మండలం మరియు రంగారెడ్డి జిల్లా) బాచుపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల సర్వే నెం.లు : 393/ఎ-బి, 392, 350, 351, 348/ఎ-బి, 346/భాగము, 345/భాగము & 346/బి లలో ప్లాట్ నెం.లు : 49, 50, 51, 70, 71 & 72 లపై 39 చ.గ.ల (మొత్తం భూమి విస్తీర్ణం 1522 చ.గ.లలో) విస్తీర్ణం భూమి అవిభాజ్యవాటాతో పాటు 1406 చ.అ.లు (కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కారు పార్కింగ్ ఏరియాతో సహా) బిల్టప్ ఏరియా కలిగి పృథ్వీ రెసిడెన్సీగా పిలువబడే భవనము 3వ అంతస్తులో ఫ్లాట్ నెం.202 గల నివాస ఫ్లాట్ యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : కారిడార్ మరియు లిఫ్ట్. భూమి సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.లు : 52 & 69, తూర్పు : 30' వెడల్పు రోడ్, దక్షిణం : ఖాళీ ప్రదేశం, పడమర : పొరుగువారి భూమి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించిన వారు : శ్రీ బొద్దు రాజా కిషోర్ & శ్రీమతి బొద్దు నీలిమ దీప్తి.
తేది : 01.09.2025, ప్రదేశం : హైదరాబాద్ అధీకృత అధికారి